# రియాక్షన్



"ఏమండీ... మీరు ఫ్యాక్టరీ నుండి త్వరగా రావాలి. బాబుకి కంఠం బాగా వాచింది. గుటక వెయ్యడానికి కూడా ఇబ్బంది పడుతున్నాడు" అని కంగారుగా సేఠ్ జితామల్‌కి ఫోన్ చేసింది ఆయన భార్య.

"సరె- నువ్వు కంగారు పడకు. నేను ఇప్పుడే బయలుదేరి డాక్టరుగార్ని మన కారులోనే తీసుకువస్తాను" అన్నాడు సేఠ్‌జీ. ఆయన పెద్ద మందుల ఫ్యాక్టరీకి యజమాని.

మరో నలభయి నిమిషాలలో, డాక్టరుని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చాడు సేఠ్‌జీ.

డాక్టర్‌గారు ఆ పదేళ్ల పిల్లాడిని పరీక్షించి, "ఇతని గొంతు ఇన్ఫెక్టు అయింది. ఇంజక్షన్ ఇస్తేనే కాని త్వరగా తగ్గదు. ఇంతకుముందు ఎప్పుడయినా పెన్సిలిన్ ఇంజక్షన్ ఇప్పించారా?" అని అన్నారు.

డాక్టరుగారు తన మెడిసిన్ కిట్ తెరిచి అందులో ఇంజక్షన్ కోసం వెతకసాగాడు. అది లేకపోవడంతో, "అరే... నాదగ్గర స్టాక్ అయిపోయింది" అన్నాడు.

"ఫర్వాలేదండీ. మా దగ్గర్లోనే మెడికల్ షాప్ ఉంది. డ్రైవర్‌ను కారు మీద పంపించ నిమిషంలో తెప్పిస్తాను" అన్నాడు సేర్‌జీ.

మరొక్క పది నిముషాల్లో డ్రైవర్ ఇంజక్షన్ మందుని సిరంజిలోకి ఎక్కించి "ఇతనికి పెన్సిలిన్ పడుతుంది అన్నారుగా. అందువల్ల టెస్టుడోస్ ఇయ్యడం లేదు" అన్నారు.

"అవసరం లేదండీ... ఫుల్ ఇంజక్షన్ ఇచ్చేయండి!" అన్నాడు సేర్‌జీ.

డాక్టర్‌గారు సేర్‌జీ కొడుక్కి ఇంజక్షన్ ఇచ్చాడో, లేదో... ఆ కుర్రవాడు మెలికలు తిరిగిపోవడం మొదలుపెట్టాడు.


"అరె... రియాక్షన్ వచ్చినట్లుంది!" అంటూ మెడికల్ కిట్‌లో దానికి విరుగుడు మందు కోసం వెతకసాగాడు డాక్టర్ కంగారుపడుతూ.

ఆ మందుని తీసేలోపే ఆ కుర్రవాని ప్రాణం పోయింది. మనిషి నల్లబడిపోయాడు.

సేర్ జఠామల్ ఆ ఇంజక్షన్ సీసాని తీసుకుని భయంభయంగా దానివంక చూశాడు. దానిని తయారుచేసిన కంపెనీ పేరు చూడగానే గతుక్కుమన్నాడు.

ఆ మందు ఆయన కంపెనీలో తయారయ్యిందే!

– జాగృతి వారపత్రిక... *2–8* ఏప్రిల్ *'90*



## నా ఫూల్ అవుతారా..?

ఆ అబ్బాయి, అమ్మాయి తరచుగా బస్‌స్టాప్ దగ్గర కలుసుకుంటుండేవారు. పరిచయం పక్కాన పడుతుండడంతో ఓరోజు ఆ అమ్మాయి అడిగింది-

"మీకు పెళ్లయిందా?"

"కాలేదు. నేను ఎవరికీ ఫూల్‌ని కాలేదు" అన్నాడు ఆ అబ్బాయి గర్వంగా కాలరెగరేస్తూ.

"అయితే... మీరు నా ఫూల్ అవుతారా?" అని అడిగింది ఆ అమ్మాయి ఆశగా.